NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2011

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours | 100 marks

---

## PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY

1. This question paper consists of 13 pages.
2. Read the instruction to each question carefully.
3. Answer all sections.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Strike off all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2011 

1. ఏ భాగము

## గ్రహించుట

## ఈ క్రింద ఇచ్చిన కథను చదివి అర్థంగ్రహించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి:



# సింహము,కుందేలు



పూర్వము ఒక అడవిలో ఒక సింహము నివసించుచుండెను. ఆ అడవికి తానే రాజును అని దానికి మిక్కిలి గర్వము. అది ప్రతి దినము తనకు ఆకలి అయినప్పుడు అడవిలో తనకు కనపడిన పెక్కు చిన్న జంతువులను చంపి వాని మాంసమును కడుపునిండ తిని తన గుహకుపోయి నిద్రించుచుండెను.

నానాటికి అడవిలోని జంతువులు తక్కువకాజొచ్చెను. దాని వలన జంతువులకు మిక్కిలి భయము కలిగెను. ఒకనాడు జంతువులు అన్నియు సభచేసి ప్రతిదినము వంతు ప్రకారము ఒక జంతువుమాత్రము సింహమునకు ఆహారముగా పోవుటకు ఏర్పాటుచేసికొనెను. ఈ ఏర్పాటువలన ఒకేమారు పెక్కు జంతువులు నశించిపోవు ప్రమాదము తప్పినది. ఈ ఏర్పాటుకు సింహముకూడ ఒప్పుకొనెను.

కొన్నినాళ్ళకు ఒక కుందేలు వంతు వచ్చెను. పాపము దానికి సింహమునోట పడి చావవలసివచ్చెనే అని దుఃఖము కలిగెను. ప్రాణము అనిన ఎవరికి తీపికాదు? అందువలన ఉదయముననే లేచి సింహము గుహవైపు మెల్లగాపోవుచు, చావు తప్పించుకొనుటకు ఒక ఉపాయము ఆలోచింపసాగెను.

అంతలో దారిప్రక్కన, దానికి ఒకపాడునుయ్యి కానవచ్చెను. ఆ కుందేలు నూతిలోనికి తొంగిచూడగా నీటిలో తన నీడ చక్కగా మరొక కుందేలువలె కనపడెను.

వెంటనే ఆ కుందేలుకు ఒక ఉపాయము తట్టినది. అంతట తన తెలివికి తానే సంతోషపడుచు కుందేలు కొంత ఆలస్యముగా సింహము చెంతకు పోయెను. ఆకలితో కొట్టుకొనుచున్న ఆ సింహము ఆలస్యము చేసినందుకు కుందేలుపై మండిపడెను.

అప్పుడు ఆ కుందేలు ఇట్లు చెప్పెను. "మృగరాజా, నీకు ఆహారముగా వేళకు రావలెనని వేగముగా బయలుదేరితిని. కాని దారిలో మరొకసింహము అడ్డుపడి, నేనే ఈ అడవికి రాజును అని నన్ను చంపవచ్చెను. అంతట నేను ఎట్లో తప్పించుకొని వచ్చితిని. అందువలన ఆలస్యము ఐనది."

ఆ మాటలకు సింహము ఇంకను మండిపడి, "ఈ అడవికి నేను కాక వేరొక సింహము రాజు ఎట్లు కాగలదు? నీకు అగుపడిన సింహమును వెంటనే చూపుము. దానిని చంపెదను," అనెను. కుందేలు మృగరాజునకు దారి చూపుచు, ఆ పాడు నూతివద్దకు తీసికొని పోయి, "మృగరాజా, ఆ సింహము అందులో దాగిఉన్నది, చూడుము," అని నూతిలోనికి చూపించెను.

ఆ తెలివితక్కువ సింహము నూతిలోనికి తొంగిచూడగా దాని నీడయే కనపడెను. ఆ నీడయే మరొక సింహము అనుకొని కోపముతో అరచెను. ఆ అరపు నూతినుండి మారుమ్రోగెను. ఆ మ్రోత నూతిలోని సింహముయొక్క అరపు అనుకొని దానిని చంపవలెనని నూతిలోనికి దూకెను. అంతట అది కాళ్ళు విరిగి తలపగిలి చచ్చెను.

తన ఉపాయము ఫలించినందుకు కుందేలు సంతోషపడి అడవిలోనికి పోయెను. సింహము తన తెలివితక్కువవలన తానే నూతిలోపడి చచ్చినసంగతి కుందేలు ఇతర మృగములకు చెప్పెను. మృగములు మిక్కిలి సంతసించెను.

IEB Copyright © 2011

1.1 ఈ కథ పేరు :

1.1.1 కాకి - నక్క

1.1.2 పిల్లులు - కోతి

1.1.3 సింహము , కుందేలు (2)

1.2 ఈ కథలో సింహము ఎలా చనిపోయెను ?

1.2.1 తెలివి ఎక్కువై

1.2.2 తెలివి తక్కువ తనం వల్ల

1.2.3 కోపం వల్ల (2)

1.3 ఈ క్రింది మాటలను సొంతవాక్యములలో వ్రాయండి :

1.3.1 నానాటికి

1.3.2 వంతుప్రకారము

1.3.3 మండి పడుట (3 × 2 = 6)

1.4 ఖాళీలను పూరించండి

1.4.1 ఆ అడవికి తానే రాజును అని దానికి మిక్కిలి

____________.

1.4.2 ఆ కుందేలు నూతిలోనికి తొంగిచూడగా నీటిలో తన ____________ చక్కగా మరొక కుందేలు వలె కనపడెను.

1.4.3 కుందేలు మృగరాజునకు దారి చూపుచు , ఆ పాడు ____________ వద్దకు తీసికొని పోయెను.

1.4.4 ____________ అడవిలోని జంతువులు తక్కువ కాజొచ్చెను.

1.4.5 ప్రాణాము అనిన ఎవరికి ____________ కాదు ? (5 × 2 = 10)

IEB Copyright © 2011

1.5 ఈ క్రింది ప్రశ్నలకు అవును/కాదు జవాబు వ్రాయండి:

1.5.1 పూర్వము ఒక ఊరిలో ఒక సింహము నివసించు-చుండెను.

1.5.2 నానాటికి అడవిలోని జంతువులు తక్కువ కాజొచ్చెను.

1.5.3 వెంటనే ఆ కుందేలుకు ఒక ఉపాయము తట్టినది.

1.5.4 ఆ తెలివి తక్కువ సింహము నూతిలోనికి తొంగిచూడగా దాని నీడయే కనపడెను.

1.5.5 తన ఉపాయము ఫలించనందుకు కుందేలు దుఃఖపడి అడవి లోనికి పోయెను.

(5 × 2 = 10)

1.6 ఈ క్రింది వాక్యములను సరిగా తిరిగి వ్రాయండి :

1.6.1 ఒక సింహము ఒక అడవిలో పూర్వము నివసించుచుండెను.

1.6.2 జంతువులు అడవిలోని తక్కువ కాజొచ్చెను నానాటికి.

1.6.3 అంతలో ఒక పాడునుయ్యి దారిప్రక్కన కానవచ్చెను.

1.6.4 కుందేలు ఆ ఇట్లు అప్పుడు చెప్పెను.

1.6.5 సింహము తొంగి చూడగా ఆ తెలివి తక్కువ నూతిలోనికి నీడయే దాని కనపడెను.

(5 × 2 = 10)

IEB Copyright © 2011 

1.7 క్రింద పదములను సరిగ్గా వ్రాయండి :

1.7.1 గరము

1.7.2 ఏరాటు

1.7.3 పాడునుయి

1.7.4 మగరాజు

1.7.5 మారుమోగెను (5 × 2 = 10)

1.8 ఈ క్రింది పదములను విడదీసి వ్రాయండి. (సంధులు) :

1.8.1 నివసించుచుండెను

1.8.2 కొన్నినాళ్ళకు

1.8.3 సంతోషపడు

1.8.4 తప్పించుకొని

1.8.5 చంపవలెనని (5 × 2 = 10)

1.9 ఈ క్రింది పదములకు స్త్రీలింగం వ్రాయండి :

1.9.1 రాజు

1.9.2 మగ సింహము

1.9.3 మృగ రాజు

1.9.4 స్నేహితుడు

1.95 అన్న (5 × 2 = 10)

**70 marks**

IEB Copyright © 2011

2. వ భాగము

2.1 ఈ క్రింది ఇచ్చిన పాఠము చదవి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

# గాంధి బాల్యము

| | | |
|---|---|---|
| స్వరాజ్యము | పరీక్షాధికారి | దస్తూరి |
| బాల్యము | వర్ణక్రమము | విద్యార్థులు |
| గుజరాతురాష్ట్రము | సంజ్ఞ | హెచ్చరించు |
| పోరుబందరు | అసత్యము | |

మీరు గాంధితాతనుగూర్చి విని ఉందురు. ఆయన మనకు స్వరాజ్యము తెచ్చినవాడు. మనము ఎట్లు నడుచుకొనవలెనో ఆయన చూపినాడు.

మహాత్ముని బాల్యము తెలిసికొనదగినది. ఆయన గుజరాతు రాష్ట్రములోని పోరుబందరు పట్టణములో 1869 సంవత్సరము అక్టోబరు రెండవతేదీనిపుట్టెను. తండ్రి కరంచందుగాంధి. తల్లి పుతలీబాయి. గాంధి మహాత్ముని పూర్తిపేరు మోహనదాసు కరంచందు గాంధి.

ఆయనకు తల్లిదండ్రులయందు భక్తి ఎక్కువ. పుతలీబాయి సూర్యుని చూడనిదే భోజనము చేసెడికాదు. గాంధికూడ తల్లితోపాటు మబ్బుచాటునదాగియున్న సూర్యుని

వెదకుచుండెడివాడు. సూర్యుడు కనిపించినపుడు పరుగెత్తు కొనిపోయి తల్లికి చెప్పెడివాడు.

గాంధి తనకు ఏడేండ్లు వచ్చువఱకు పోరుబందరు నందే చదివెను. ఒకసారి గాంధి చదువు పాఠశాలకు పరీక్షాధికారి వచ్చెను. ఆయన కొన్ని ఇంగ్లీషుమాటలు చెప్పి బాలురను వ్రాయుడనెను. తరగతిలోని బాలురందఱు సరిగా వ్రాసిరి. గాంధి మాత్రము 'కెటిల్' అను పదమునకు వర్ణక్రమము తప్పు వ్రాసెను.

తరగతి ఉపాధ్యాయుడు అది చూచెను. ప్రక్క బాలుని పలకచూచి తప్పుదిద్దుకొనుము అని గాంధికి సంజ్ఞ చేసెను. కాని బాలగాంధికి అట్టి చెడ్డపని చేయుటకు ఇష్టము లేకపోయెను.

అసత్యము అనిన గాంధికి గిట్టదు. చిన్నతనము నుండియు ఆయనకు పుతలీబాయి సత్యము, అహింస మొదలగు మంచిగుణములు అలవఱచెను. గాంధిబాల్యమున తన దస్తూరి విషయమై ఎక్కువ శ్రద్ధతీసికొనలేదు. ఆయన తన జీవితచరిత్రలో ఆ విషయము వ్రాసెను. విద్యార్థులు తమ దస్తూరి విషయమై ప్రత్యేకమగు శ్రద్ధ పూనవలెనని ఆయన హెచ్చరించెను.

2.1.1 గాంధి తల్లితండ్రులు ఎవరు ?

2.1.2 ఆయన ఎప్పుడు, ఎక్కడ పుట్టెను ?

2.1.3 గాంధి పూర్తిపేరు ఏమి ?

2.1.4 దస్తూరి విషయమై గాంధి ఏమి చెప్పెను?

2.1.5 చిన్నతనము నుండి పుతలీబాయి గాంధికి ఏమి నేర్పించెను?

(5 × 1 = 5)

IEB Copyright © 2011

2.2 ఈ క్రింది పదములకు అర్థమివండి :

2.2.1 భోజనము __________

2.2.2 తప్పు __________

2.2.3 ఎక్కువ __________

2.2.4 భక్తి __________

2.2.5 ఇష్టము __________ (5 × 1 = 5)

**10 marks**

3. వ భాగము

3.1 ఈ క్రింది పద్యమును చదివి ఖాళీలను పూరించండి :

## సుమతీ!

అక్కఱకురాని 3.1.1
మ్రొక్కిన 3.1.2 వేల్పు | మోహరమున తా
నెక్కిన పారని 3.1.3
గ్రక్కున విడువంగవలయు | గదరా 3.1.4 1

ఇమ్ముగ చదువని 3.1.5
3.1.6 యని పిలిచి యన్న | పలుకని నోరున్
తమ్ముల 3.1.7 నోరును
3.1.8 మను ద్రవ్వినట్టి | గుంటర సుమతీ ! 2

ఉపకారికి 3.1.9
విపరీతము గాదు చేయ | వివరింపంగా
అపకారికి నుపకారము
నెపమెన్నక 3.1.10 | నేర్పరి సుమతీ ! 3

(10)

IEB Copyright © 2011

3.2 ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి:

# మంచి పిల్లవాడు

(అభినయ గీతము)

| | | |
|---|---|---|
| పెందలకడ | తొలగెదను | జాతి |
| ముదము | మెలగెదను | బంటు |
| విందులు | భక్తి | |
| తుంటరి | రక్తి | |

**1**

పెందలకడనే
లేచెదను
పొందుగ మొగమును
కడిగెదను





**2**

చక్కగ స్నానము
చేసెదను
మిక్కిలి దేవుని
వేడెదను

**3**

ఉతికిన బట్టలు
కట్టెదను
ముదమున పాఠము
చదివెదను



IEB Copyright © 2011



**4**

అమ్మకు తోడై
నిల్చెదను
కమ్మని విందులు
మ్రింగెదను

**5**

వేళకు బడికి
పోయెదను
మేలగు చదువులు
నేర్చెదను





**6**

భక్తిని గురువుల
కొల్చెదను
రక్తిని ఆటలు
ఆడెదను

**7**

తుంటరివాండ్రకు
తొలగెదను
బంటై జాతికి
మెలగెదను.



ప్రశ్నలు :

3.2.1 పెందలకడనే లేచి ఏమి చేసెదవు ?

3.2.2 స్నానము చేసిన తరువాత ఏమి చేస్తావు ?

3.2.3 అమ్మకు తోడుగా ఉండి ఏమి ప్రెంగెదవు ?

3.2.4 బడికి పోయి ఏమి నేర్చుకుంటావు ?

3.2.5 భక్తిని ఎవరిని కొల్చెదవు ? (5 × 2 = 10)

**20 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2011